క్లుప్తంగా

అమ్మవారి ఆలయంలో మజ్జిగ పంపిణీ

భైంసా: బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో ఆదివారం ఈవో విజయరామారావు.. భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చైర్మన్ శరత్‌పాఠక్, వైదిక బృందం, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే తరగతులు ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని తిరుమల బాలాజీ రైస్‌మిల్లు ఆవరణలో ఆదివారం కరాటే శిక్షణ తరగతులను ఎస్సై లింబాద్రి ప్రారంభించారు. కరాటేలో రాణించిన పలువురు చిన్నారులకు సర్టిఫికెట్లు, పతకాలను ఎస్సై అందజేశారు. కార్యక్రమంలో మనోహర్, మనిచరణ్ తదితరులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ


సిబ్బందితో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను నిర్మల్‌రూరల్ సీఐ శ్రీనివాస్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులు పరిశీలించి కేసుల వివరాలను ఎస్సై హన్మాండ్లు అడిగి తెలుసుకున్నారు. 100కు డయల్, సైబర్ నేరాలు, రోడ్ భద్రత నిబంధనల గురించి సూచనలు చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్సై హన్మాండ్లు, సిబ్బంది సాయన్న, గోవింద్, మహేందర్, రమేశ్, సంతోషి పాల్గొన్నారు.

పోచమ్మ బోనాలు


ఆలయం వద్ద బోనాలతో మహిళలు

కడెం: మండలంలోని కొండుకూర్‌లో పోచమ్మతల్లి ఆలయ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్ల నడుమ ప్రధాన వీధుల గుండా ఆలయానికి వెళ్లారు. కుండల్లో వండిన నైవేద్యాన్ని మోదుగు ఆకుల్లో పోచమ్మతల్లికి సమర్పించారు.

వీడ్కోలు హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఖానాపూర్: పట్టణంలోని జీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ జ్ఞాన సముపార్జన చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

కుంటాల: కుంటాలలోని శ్రీ గజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

సలహాదారుని కలిసిన పాకాల

నిర్మల్‌టౌన్: తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

భూమిపూజ


భూమిపూజ చేస్తున్న నాయకులు

లోకేశ్వరం: మండలంలోని ధర్మోరలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఆదివారం హన్మంత్‌రెడ్డి దంపతులు భూమిపూజ చేశారు. గ్రామంలో ఉన్న పురాతన మందిరం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తుల సహకారంలో నూతన ఆలయ నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, మంద భాస్కర్, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు రమేశ్‌గౌడ్, సాయాగౌడ్, భూమన్న, నవీన్, భాజన్న, సాయన్న తదితరులున్నారు.

పంట కుప్పలతో ముప్పు


లోకేశ్వరం-దేగాం రోడ్డుపై ఆరబెట్టిన మక్కలు

- ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు


లోకేశ్వరం-ధర్మోర రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం


పుస్పూర్‌లో రోడ్డుపై మక్కకుప్పల వద్ద రాళ్లు

లోకేశ్వరం: మండలంలోని ఆయా గ్రామాల్లో రోడ్లపై పోసిన పంట కుప్పలతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పంటను ఆరబెట్టుకునేందుకు కల్లాలు లేకపోవడంతో రైతులు తారు రోడ్లను ఆశ్రయిస్తున్నారు. చేతికొచ్చిన పంట దిగుబడుల్లో తేమశాతం తగ్గించుకునేందుకు కొన్ని గ్రామాల్లో మక్కలను మాత్రమే రోడ్లపై ఆరబెట్టుకోవాలని నిబంధనలు విధించుకున్నారు. కానీ రోడ్లపైనే కంకులు, మక్కలు, వరి ధాన్యం కుప్పలను రోజుల తరబడి ఉంచుతుండటంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

వాహనదారులకు ముప్పు..

ఏటా సీజన్ రాగానే కర్షకులు రోడ్లపై ఇరువైపులా పంట కుప్పలు పోయడంతో రహదారులు కల్లాలుగా మారుతున్నాయి. ఒక పక్క మక్కలను, మరో పక్క వరిధాన్యం ఆరబెడుతుండటంతో రాత్రి వాహనదారులు అదుపు తప్పి కింద పడుతున్నారు. గతంలో పలువురు ఈ ప్రమాదాల్లో మరణించిన ఘటనలున్నాయి. కానీ కల్లాలు లేకనే తారు రోడ్లపై పంటను ఆరబెట్టాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

కల్లాలు నిర్మించాలి..

గతంలో ఉపాధిహామీ పథకం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, బీసీలకు తొంబై శాతం సబ్సిడీపై కల్లాల నిర్మాణానికి ఆసక్తి కల వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. కొన్ని గ్రామాల్లో నిర్మాణాలు పూర్తవగా బిల్లులు రాలేదని పలువురు రైతులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి మరిన్ని కల్లాలు నిర్మిస్తే రోడ్లపై పంట పోసేవారి సంఖ్య తగ్గుతుందని రైతులు అంటున్నారు.

కల్లాలు లేకనే..



మాకు కల్లాలు లేకనే పంటలో తేమశాతం తగ్గించుకునేందుకు రోడ్లపై ఆరబెడుతున్నాం. ప్రభుత్వం కల్లాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే మేం నిర్మించుకుంటాం. అప్పుడు కల్లాల్లోనే పంటను ఆరబెట్టుకుంటాం.

– ఎల్లయ్య, వట్టోలి

మాకు గత్యంతరం లేకనే..



ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై కల్లాలను నిర్మించి ఇవ్వాలి. వాహదారులకు ఇబ్బంది కల్గించాలని కాదు.. మాకు గత్యంతరం లేకనే పంటల్లో తేమను తగ్గించుకునేందుకు రోడ్డుపై ఆరబెడుతున్నాం.

– ముత్యంరెడ్డి, పంచగుడి

రోడ్లపై పంట ఆరబెట్టవద్దు



ప్రధాన రహదారులపై మక్కలు, వరిధాన్యం ఆరబెట్టవద్దని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. పంట ఉంచడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కుప్పల వద్ద బండరాళ్లను పెడితే రైతులపై కేసులు నమోదు చేస్తాం.

– ఎస్సై రాజు, లోకేశ్వరం

ముమ్మరంగా వాహనాల తనిఖీ


ఎక్బాల్‌పూర్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు


ముధోల్‌లో తనిఖీ చేస్తున్న పోలీసులు

ఖానాపూర్: మండల సరిహద్దులోని ఎక్బాల్‌పూర్‌తోపాటు జిల్లా సరిహద్దులోని బాదనకుర్తి చెక్‌పోస్ట్ వద్ద ప్రధాన రహదారిపై అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. ఆదివారం ఫ్లయింగ్ స్కాడ్ టీం ఇన్‌చార్జి రవీందర్ ఆధ్వర్యంలో ఎక్బాల్‌పూర్‌లో.. ఎస్ఎస్‌టీ టీం ఆధ్వర్యంలో బాదనకుర్తి చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపడుతున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అధికారులు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో సిబ్బంది మదన్‌మోహన్, ఊషన్న, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఆదివారం పోలీసులు తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. కొనసాగాయి. ఎస్సై సాయికిరణ్ ఆధ్వర్యంలో ముధోల్ ప్రధాన రహదారిపై వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం, నగదు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కార్డన్‌సెర్చ్

- ఖానాపూర్ సీఐ సైదారావు


మాట్లాడుతున్న సీఐ సైదారావు

ఖానాపూర్: శాంతిభద్రతల పరిరక్షణకు కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఖానాపూర్ సీఐ సైదారావు అన్నారు. ఆదివారం మండలంలోని రాజురా గ్రామంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా సరైన పత్రాల్లేని 81 బైక్‌లు, ఆరు ఆటోలు, రెండు కార్లు, ఓ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం రోడ్డు సేఫ్టీ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సైలు శంకర్, లింబాద్రి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

తానూరు: మండలంలోని బోల్సాలో ఈనెల 26న అంబేద్కర్ జయంతి ఉత్సవ ర్యాలీలో జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసి మహిళలపై దాడి చేసిన యువకులపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని బోల్సా గ్రామాన్ని సందర్శించి ఘటన వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిని గుర్తించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దిగాంబర్, నరేశ్, కార్యదర్శి లింగయ్య, సిద్దార్థ, సభ్యులు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం


ఖానాపూర్: సుర్జాపూర్‌లో ప్రచారం చేస్తున్న నేతలు


కుంటాల: సూర్యాపూర్‌లో..


లక్ష్మణచాంద: మునిపెల్లిలో..

ఖానాపూర్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపించాలని పట్టణంతోపాటు మండలంలోని సుర్జాపూర్, సత్తనపల్లి, దిలావర్‌పూర్, మేడంపల్లి, బాదనకుర్తి తదితర గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జంగిలి శంకర్, గుగ్లావత్ రాజేందర్‌నాయక్, మామిడాల శ్రీనివాస్, నిట్ట రవి, శ్యామ్, గుమ్ముల రమేశ్, రాసమల్ల అశోక్ నబీఖాన్, మాసుల లక్ష్మీరాజం, సాజిద్, గంగరాజం తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి, మన్మద్, బామ్ని(కే) గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కన్వీనర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రచారంలో చిన్నారెడ్డి, భోజన్న, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): అదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి సుగుణ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ ముధోల్ నియోజకవర్గ పార్లమెంట్ కోఆర్డినేటర్ జాదవ్ మోతిలాల్ పటేల్ పిలుపునిచ్చారు. మండలంలోని బామిని(బి)లో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సూచనల మేరకు ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ స్థాయి కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాకిడి నవీన్, సుధాకర్, సలీం, సాయినాథ్, జీవన్, సయ్యద్ కలీం తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను ఆదిలాబాద్ ఎంపీగా గెలిపించాలని జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, ముధోల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సూర్యాపూర్ శ్రీ రాజరాజేశ్వరాలయంలో పూజల అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్, భోజారాం పటేల్, కొత్తపల్లి బుచ్చన్న, జుట్టు లక్ష్మణ్, జుట్టు మహేందర్, రమణగౌడ్, ఖదీర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మునిపెల్లి, వడ్యాల్, కనకాపూర్, బోరిగాం, రాచాపూర్, ధర్మారం, కంజర్, బాబాపూర్, నర్సాపూర్ తదితర గ్రామాల్లో ప్రజలకు కాంగ్రెస్ అమలు చేసే ఆరు గ్యారంటీల కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఈటెల శ్రీనివాస్, నాగేష్, లింగారెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్


కంచె లేకుండా చేతికి అందేలా ట్రాన్స్‌ఫార్మర్

లోకేశ్వరం: మండలంలోని మొహాళ బస్టాండు ప్రాంతంలో ఏర్పాటు చేసిన సింగిల్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చేతికి అందే ఎత్తులో ఉంది. దీంతో ప్రయాణికులు అటువైపు వెళ్లేందుకు జంకుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి దాని ఎత్తు మరింత పెంచాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

తండ్రి, కూతురుకు పురస్కారాలు


ఉత్తమ నటుడు డా.వేణుగోపాలకృష్ణ


ఉత్తమ నటి పురస్కార గ్రహీత సుహాసిని

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రానికి చెందిన వైద్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ, ఆయన కుమార్తె సుహాసినిలను ఉగాది నంది, ఐకాన్ పురస్కారాలు వరించాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో సినీ నిర్మాణ సంస్థ మెగా ఎంటర్‌ప్రైజెస్ ఏటా ప్రత్యేక ఉగాది నంది, ఐకాన్ పురస్కారాలను అందజేస్తున్నారు. ఈ సంవత్సరానికి గానూ ఆదివారం పురస్కార గ్రహీతల జాబితాను విడుదల చేయగా జిల్లావాసులైన వీరికి ఇందులో చోటు దక్కింది. వీరు ఇరువురు పలు లఘు చిత్రాల్లో నటిస్తూ కళలపై మక్కువ ప్రదర్శిస్తున్నారు. ప్రేమతో నాన్న, మహారాజు ఆవేదన చిత్రాల్లో కనబర్చిన నటనకు ఉత్తమ నటిగా సుహాసిని, ఉత్తమ నటుడిగా డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఎంపికయ్యారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



పెంబిలో చాయ్ ఇస్తూ ఓట్లు అడుగుతున్న మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్


ఓలాలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఖానాపూర్: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తర్లపాడ్‌లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంకం మహేందర్, ఆకుల శ్రీనివాస్, డి.మల్లయ్య, రవీందర్‌రెడ్డి, టేకు ప్రకాశ్, పెద్ది రమేశ్, మేకల వెంకటేశ్, భీమన్న, హన్మంతు, గంగారెడ్డి, రవితదితరులు ఉన్నారు.

చాయ్ ఇస్తా.. బీజేపీకి ఓటేయండి

పెంబి: మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థి నగేశ్‌కు మద్దతుగా మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఓ హోటల్‌లో చాయ్ ఇస్తూ అక్కడకు వచ్చిన వారిని బీజేపీ ఓటేసి నగేశ్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, అసెంబ్లీ కన్వీనర్ మహేందర్, రవి, రాము, భీమేశ్, మహేందర్, ధారాసింగ్ తదితరులు ఉన్నారు.

కుంటాల: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి నగేశ్‌ను గెలిపించాలని ఎంపీటీసీ కట్ట రవి పేర్కొన్నారు. మండలంలోని ఓలా గ్రామంలో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంపర్క్ అభియాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మోతీరాం పటేల్, నాగలింగం, వేముల సాయి, పవన్, కిషన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.





అధ్వానంగా రోడ్లు

జిల్లా కేంద్రంలో కబుతర్ కామన్ నుంచి పింజరిగుట్ట వెళ్లే రోడ్డుతోపాటు బుధవార్‌పేట్ నుంచి గాంధీచౌక్ వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి అధ్వానంగా మారాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్


విద్యార్థినిని అభినందిస్తున్న ఎమ్మెల్యే రామారావ్

భైంసాటౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తానూర్ మండలం ఉమ్రి గ్రామానికి చెందిన కదం అంకిత ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో విద్యార్థినిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. నియోజకవర్గం నుంచి స్టేట్ టాపర్‌గా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

విజయ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని విజయ ఉన్నత పాఠశాలలో ఆదివారం గ్రా డ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎఫ్ ఆర్ఓ గోపిడి జైపాల్‌రెడ్డి, డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు ఓ లక్ష్యం నిర్దేశించుకొని దానిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ కమిటీ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య, ఆర్.వెంకట్, పాఠశాల వైస్ చైర్మన్ అంబారాణి, కరస్పాండెంట్ నాగభూషణం, ఆడపు సుధాకర్, విజయలక్ష్మి, కిషన్, ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.